31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 23 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అల్ఫోర్స్ విజయభేరి




చురకలు ప్రతినిధి,నిర్మల్, ఏప్రిల్, 22 : నిర్మల్ అల్ఫోర్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ సెషన్-2 లో వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.ఎస్.వర్షిని రెడ్డి --ఎఐఆర్ 211, కె.నచికేత్ -- ఎఐఆర్ 593, సిహెచ్. కవి -- ఎఐఆర్ 5711, బి. తన్మయ్ -- ఎఐఆర్ 13326, సాయి శ్రుతి --ఎఐఆర్ 12037, ఎం.డి. సనాన్ ఉర్ రహ్మాన్ -- ఎఐఆర్ 19419.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించి, ఘనంగా సత్కరించి వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, అధ్యాపకులను కూడా అభినందించారు.

### ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో
# కార్పొరేట్ స్థాయి విద్య





చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఏప్రిల్ 22 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులతో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంతో తల్లి దండ్రులకు ప్రభుత్వ పాఠశాల విద్యపై నమ్మకం పెరిగిందని, ప్రభుత్వ పాఠశాలలు,గురుకుల విద్యాలయాల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యా ల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనంచేశారు. పాఠశాలలోని వసతులను పరిశీలించారు.పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తు న్నారని,దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, సాంకేతిక విద్యను అందించడానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటుపౌష్టికాహారాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా రని మంత్రి తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశా లల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించడాని కి నిర్ణయించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. రాష్ట్రం లోని ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారంఅందించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుం టున్నట్లు మంత్రి తెలిపారు. కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. చదువు ద్వారానే సమాజంలో

-2లో

### కొనుగోలు కేంద్రాలను
## సద్వినియోగం చేసుకోవాలి



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్.

చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 22 : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం గొల్లపల్లి మండలం ఇస్రాజ్పల్లె గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మంత్రి అన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో తప్ప తాలు పేరుతో క్వింటాల్ కు నాలుగు నుంచి ఐదు కిలోల వరకు కోతల విధించేవారని మంత్రి అన్నారు. మధ్యవర్తుల దోపిడీ లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా కొనుగోలు కేంద్రాల్లో చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.

### ఆర్టీసిని బలోపేతం చేయాల్సిన
## బాధ్యత ప్రభుత్వంపై ఉంది




చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 22 : ఆర్టిసి బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆర్టిసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. ఆర్టిసి కార్మికుల సమ్మెకు మద్దతుగా జగిత్యాల పట్టణంలోని ఆర్టిసి డిపో ఎదుట బిఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంతలు మాట్లాడుతూ ఆర్టిసి కార్మికులకు ఈ పరిస్థితి రావడం బాధాకరమని, ఏ కార్మికుడు కూడా సమ్మె వెళ్లాలని కోరుకోరని, కాంగ్రెస్ పార్టీ ఆర్టిసి కార్మికులను ఆదుకుంటామని చెప్పి ఇప్పుడు హామీని వి స్మరిస్తున్నారన్నారు. ఆర్టిసి కార్మికుల కారణంగా మహాలక్ష్మి పథకం అవుతుందని, కార్మికులకు రావాల్సిన 5 డిఏలో పెండింగ్ ఉన్నాయని, 2021, 2025 పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిసి బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆర్టిసి ప్రభుత్వంలో విలీనం చేసే విధంగా అపాయింట్ డే ప్రకటించాలన్నారు. రవాణా సదుపాయాలను ప్రభుత్వం మెరుగుపర్చాలని, ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి కార్మికులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ రద్దు కోసం రోడ్డెక్కిన బీజేపీ



చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 22 : హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని , డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ శ్రేణులు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోతో ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి. ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని చక్కదిద్దడానికి పోలీసులు రంగ ప్రవేశం చేసి నాయకులు కార్యకర్తలను చదరగొట్టే ప్రయత్నం చేయడంతో పోలీసులకు, బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదం తోపులాట జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఈ సందర్భంగా బీజేపీ నేతలు దహనం చేశారు. అనంతరం బిజెపి శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన చేపట్టిన బిజెపి శ్రేణులపై పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు దారుణమని మండిపడ్డారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన పర్యావరణ కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. డంపింగ్ యార్డ్ తో వచ్చే కాలుష్యంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. అవకాశం ఉందని తెలిపారు. కరీంనగర్ వరంగల్ జిల్లాల నుండి చెత్తను ఇక్కడికి తీసుకు వచ్చి నిల్వ చేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితం కావడం, పంటలు నష్టపోవడం, పశువులకు

-2లో

## బేగంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 22 :** రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు బుధవారం ప్రారంభించారు. రైతంగానికి మేలు చేయడమే ప్రభుత్వ సంకల్పమని రైతును రాజు చేయడమే లక్ష్యంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పని చేస్తున్నారని బేగంపేట గ్రామంలో రైతులకు ధాన్యం ఆరబెట్టడం కొరకు విస్తృత స్థాయిలో భూమిని చదును చేసి బేగంపేట రైతంగాని అప్పగించారని మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా చివరి గింజ వరకు ధాన్యాన్ని కొంటామని చైర్మన్ వైనాల రాజు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ




**చురకలు విలేకరి, బీర్పూర్, ఏప్రిల్ 22 :** బీర్పూర్ మండలానికి చెందిన దివ్యాంగుల అసోసియేషన్ నాయకుడు చిర్నని శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా బుధవారం ఆయనను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## బ్రిడ్జిని ఢీకొని గొయ్యిలో పడిన టిప్పర్

**చురకలు విలేకరి, బీర్పూర్, ఏప్రిల్ 22:** బీర్పూర్ మండల శివారులో జగిత్యాల నుండి బీర్ పూర్ గుట్ట సమీపంలో గల బ్రిడ్జిని జగిత్యాల నుండి వెళు తున్న టిప్పర్ మంగళవారం రాత్రి అతివేగంగా ఢీకొని గొయ్యిలోకి దూసుకువెళ్లింది. ఈ టిప్పర్ ఇసుక కోసం గోదావరికి వెళుతున్నట్టు స్థానికులు అనుమానిస్తున్నారు. నిత్యం ఎన్నో టిప్పర్లు గోదావరి నది నుండి ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఇంత యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇదిలా ఉండగా ఇసుక కోసం గోదావరి నది కి వెళ్లే టిప్పర్లు అతివేగంగా నడుస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రస్తుతం సంఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లేదంటే భారీ ప్రాణ నష్టం జరిగి ఉండేదని చాలా వేగంగా వస్తున్న టిప్పర్ బలంగా బ్రిడ్జిని ఢీకొనడంతో బ్రిడ్జి కూలిపోగా, సంబంధిత శాఖల అధికారులు వెంటనే బ్రిడ్జి మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజగోపురం మరమ్మత్తు పనుల పరిశీలన



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 22 :** కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ రాజగోపురానికి, ముఖద్వారానికి ఉన్న రెండు ద్వారాలు భిన్నమై ఉన్నవాటిని మరమ్మతులను బుధవారం ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి పరిశీలించారు. వీరి వెంట ఆలయ స్థానాచరి కపిందర్ మరియు ఉపప్రధాన అర్చక చిరంజీవి స్వామి తదితరులున్నారు.

# డంపింగ్ యార్డ్ రద్దు కోసం రోడ్డెక్కిన బీజేపీ

**మొదటి పేజీ తరువాయి...**ఇబ్బంది కలుగుతాయని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకొని ఇక్కడి ప్రాంతంలో అశాంతిని, అల్లకల్లోల్లాన్ని సృష్టించిందని గంగాడి విమర్శించారు. నెల రోజులుగా హుజురాబాద్ లోని అన్ని వర్గాల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు , అన్ని కుల సంఘాలు జేఏసీగా ఏర్పడి డంపింగ్ యార్డ్ రద్దు కోసం పోరాటాలు, ఉద్యమాలు, నిరసనలు, నిరాహార దీక్షలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రజల, రైతుల జీవితాలతో చెలగాటమాడుతామంటే ఊరుకోమని, వారికోసం ఎంతకైనా తెగిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజల మనోభావాలను అర్థం చేసుకోకుండా, గుర్తించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ప్రజావ్యతిరేక తనుమూటగట్టుకుందన్నారు . హుజురాబాద్ ప్రజలంతా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై ఆగ్రహంగా ఉన్నారని , ఆ ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దు విషయంలో కాంగ్రెస్ , బిఆర్ఎస్ రెండు పార్టీలు రాజకీయ డ్రామాలే చేస్తున్నాయన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం కపట నాటకాలు ఆడుతున్నారని, ఈ ఈ విషయంలో ఆ పార్టీలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. ఆ రెండు పార్టీలు రాజకీయాలు పక్కనపెట్టి ప్రజల , రైతుల భవిష్యత్తు కోసం ఆలోచన చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని మార్చుకొని ,డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, హుజురాబాద్ సత్త చూపెడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, పారుపల్లి కొండాల్ రెడ్డి, బైరెడ్డి రమణ రెడ్డి, కొలకాని రాజు, దొంతరవేణి రమేష్, ర్యాకం శ్రీనివాస్, సైదాపూర్ మండల అధ్యక్షులు దెంచనాల శ్రీనివాస్, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మల రెడ్డి, జిల్లా నాయకులు మాడ వెంకట్ రెడ్డి, సంపత్ రావ్, నర్సింహ, రాజు, కౌన్సిలర్లు మోలుగురి సుమలత, పంజాల మనోజ్, తూర్పాటి లక్ష్మి దుర్గ, శీలం శ్రీనివాస్, కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కొలిపాక శ్రీనివాస్ తిప్పబత్తిని రాజు, నరాల రాజ శేఖర్, దామెర అనురాగ్ రోహిత్, మంచికట్ల మురళి, పడారి సుమన్, మోడపు వినయ్, చైతన్య రెడ్డి, బైరెడ్డి సంపత్ రెడ్డి, చిదురాల రాణి, బండారు లావణ్యతిరుపతి రెడ్డి, వెంకట్ రావ్, దేవా, రావుల శ్రీనివాస్, పంజాల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కల్వల ప్రాజెక్ట్, తనుగుల చెక్ డ్యాంలను పునరుద్ధరించండి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 22 :** శంకరపట్నం మండలం లోని కలవల ప్రాజెక్టును పునరుద్ధరిం చారని తద్వారా వీణవంక మండలానికి సాగునీరు అందించాలని, అలాగే జమ్మి కుంట మండలం తనుగుల చెక్ డ్యాము ను పునరుద్ధరించాలని తద్వారా రైతుల ను ఆదుకోవాలని హుజురాబాద్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



వొడితల ప్రణవ్ బుధవారం హైదరాబాదులో మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. గుంపుల-శంభునిపల్లి గ్రామాల పరిధిలోని తనుగు ల చెక్ డ్యాంను కూడా త్వరితగతిన పున రుద్ధరణ చేయాలని కోరారు. రైతులకు సాగునీటి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. ఇందు కు సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కల్వల ప్రాజెక్టు పున రుద్ధరించడంతోపాటు తనుగుల గుం పుల చెక్ డ్యామ్ కూడా పునరుద్ధరిస్తా మని ఇందుకు సంబంధించి అధికారుల కు కూడా ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో...

**మొదటి పేజీ తరువాయి....**
మార్పు సహజమని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంతీసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలపై విద్యార్థుల తల్లి దండ్రులకు నమ్మకం పెరిగిందని ఇందుకు ఆన్లైన్ ద్వారా వస్తున్న దరఖాస్తులే నిదర్శనమని పేర్కొన్నారు. సంక్షేమ హాస్టల్లో ఎలాంటి



ఇబ్బందులు లేకుండా తమ వంతుగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్, ఆర్డీఓ మధుసూదన్, స్థానిక ప్రజాప్రతి నిధులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 22 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్థాపించే నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలో జాగృతి నాయకులు ప్రచార పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 25న హైదరాబాదులో జరగనున్న పార్టీ ఆవిర్భావ సభకు ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ



జాగృతి నాయకులు పిలుపునిచ్చారు. ?జాగృతి నాయకులు పొన్నం శిరీష, రమేష్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేర్చడానికి, రాష్ట్ర సంపూర్ణ వికాసం కోసమే కవితక్క కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో ఈ పార్టీ ద్వారా తెలంగాణ ప్రజలకు రాజకీయంగా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లోనూ అండగా నిలుస్తామని అన్నారు. చారిత్రాత్మక కవితక్క పార్టీ ఆవిర్భావ సభకు పట్టణ ప్రజలు, యువత స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు బండ అశోక్, నరేష్, హరీష్, ప్రసన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్లకు అండగా హరి అశోక్ కుమార్

**- నిరాధరణ వృద్ధ తల్లి దండ్రుల తరపున ఫిర్యాదులు**
**-గెంటేసిన కొడుకులకు, కూతుర్లకు కౌన్సిలింగ్**
**- గత పదేళ్లుగా సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా సీనియర్ సిటిజెన్లకు విశిష్ట సేవలు**



**చురకలు విలేకరి జగిత్యాలఏప్రిల్ (22) :** జగిత్యాల పట్టణము బ్రాహ్మణ వాడ (పటేండ్ల వాడ)కు చెందిన రిటైర్డ్ తహసీల్దార్,న్యాయ వాది,టీ భీసీ జేఏ సీ అధ్యక్షులు,తెలంగాణ మున్నూరు కాపు సంఘం సెక్రటరీ జనరల్, పెన్షనర్స్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు అయిన హరి అశోక్ కుమార్ జగిత్యాల జిల్లాలో కనికరంలేని కొడుకుల, కోడళ్ళ,కూతుర్ల,వారసుల నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రులకు నేనున్నానంటూ అభయ మిస్తూ అండగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆస్తి లాక్కొని తల్లి దండ్రులను గెంటే యడం, సరైన తిండి పెట్టకుండా చిత్ర హింసలకి గురి చేయడం,సూటి పోటీ మాటలతో మానసిక క్షోభ కు గురి చేయడం, తల్లి దండ్రులు మరణిస్తే కర్మకాండలకు రాకుండా ఉండడం వంటి కని కరం లేని వారికి కౌన్సిలింగ్ చేయడం, వినకుంటే వారి ఇంటి ముందు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు విశ్వనాతం, పి.సి.హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్, ప్రకాష్,అశోక్ రావు,యాకూబ్ తధితరుల బృందంను తీసుకొని వెల్లి ధర్నాలు చేయడం,వయో వృద్ధుల సంరక్షణ చట్టం ట్రైబ్యూనల్ చైర్మన్లు అయిన రెవిన్యూ డివిజన్ అధికారుల వద్ద కేసులు పెట్టించి పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించడం,వినని వారికి జైలు శిక్షలు వేయించడం నిత్య కృత్యంగా ఆయన సేవలు చేస్తున్నారు. అర్ధరాత్రి ఎవరైనా కొడుకులు తల్లి దండ్రులను ఇంట్లోంచి గెంటి వేసిన సందర్భ పరిస్థితిలో ఆశ్రయమిచ్చి ఆధుకుంటున్నారు.తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ను హైదరాబాద్లో రాష్ట్రస్థాయి రిటైర్డ్ ఉన్నతాధికారి అయిన పి. నర్సింహా రావు 2016లో ఏర్పాటు చేయగా, దాని శాఖకు జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన హరి అశోక్ కుమార్ జగిత్యాల జిల్లా కేంద్రంలో టాస్కా అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటు చేసి మొదటగా జిల్లా వ్యాప్తంగా 60 ఏళ్ళు దాటిన వృద్ధుల పై వేధింపుల వివరాలు సేకరించారు.ఆ సేకరణ లో జగిత్యాల జిల్లాలో 1,20,227మంది వృద్ధులు ఉండగా వారిలో 35,శాతం ఆస్తుల కోసం,30శాతం పోషణ కోసం,, 25శాతం వైద్య ఖర్చుల కోసం,10 శాతం ఇతర కారణాలవల్ల వేధింపులు జరుగుతున్నట్లు తేలింది.ఆ తరువాత ప్రక్రియగా జిల్లా,డివిజన్,మండల కేంద్రాల్లో వయో వృద్ధుల సంరక్షణ చట్టం-2007రూల్స్ 2011పై అవగాహన సదస్సులు తన అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, జిల్లా ప్రతినిధులు పి.సి.హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్, వెలముల ప్రకాష్,ఎం.డీ.యాకూబ్, తదితరులతో కూడిన బృందాలతో అవగాహన సదస్సులు నిర్వహించడం తో నిరాధరణకు గురవుతున్న వృద్ధుల్లో అవగాహన కలిగి ఫిర్యాదులు చేయడం ప్రారంభించారు.ఆలా పదేళ్లలో 869 నిరాధరణ కేసుల పరిష్కారం చేయించారు.తాజాగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశపెట్టి తెచ్చిన చట్టంలో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు కన్న వారిని నిర్లక్ష్యం చేస్తే పోషణకు వారి వేతనంలో 15శాతం లేదా రూ.10వేలు కోత విధించి ఆ వృద్ధ తల్లిదండ్రుల ఖాతాల్లో వేసేందుకు చట్టం చేశారు.ఈ చట్టం కింద సైతం హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించిన వృద్ధులు ఆయన సాయం తో కలెక్టర్ కు ఫిర్యాదు లు చేస్తున్నారు.

**వృద్ధులకు ఆసరాగా ఉంటున్నా -హరి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా.**

నిరాధరణకు గురవుతున్న వయో వృద్ధులైన తల్లి దండ్రులకు ఆసరాగా ఉంటూ వారి కొడుకులకు, కోడళ్ళకు, కూతుర్లకు,వారసులకు కౌన్సిలింగ్ ఇస్తూ పరిష్కారం చూపుతున్నాం.వినని వారిపై ట్రిబ్యునల్లో కేసులు వేయిస్తున్నాం. మా అసోసియేషన్ ప్రతినిధులతో జిల్లా డివిజన్, మండల, గ్రామాల్లో వయో వృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్పల్లి ఆర్డీవో నర్సింహా రావుల ఆధ్వర్యంలో వయో వృద్ధుల కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నంబర్ వన్గా జగిత్యాల జిల్లా నిలిచింది.వృద్ధుల కేసుల్లో పోలీసులు తగు చర్యలు తీసుకోవాలి.తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహారావుకృషితో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ సెంటర్లు, ప్రభుత్వ వృద్ధాశ్రమాలు ఏర్పాటు అవుతున్నాయి. సీనియర్ సిటిజెన్స్ సంక్షేమము కోసం రాష్ట్ర సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేసి ఆ కమిషన్కు రాష్ట్ర చైర్మన్గా మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పీ. నర్సింహారావును చైర్మన్గా నియమించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాం.



## గ్రామీణ వైద్యునిగా లింబాద్రి సేవలు చిరస్మరణీయం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి గ్రామంలో ఉరుమల్ల లింబాద్రి (82) సీనియర్ ఆర్ యం పి గ్రామీణ వైద్యులుగా చేసిన సేవలు చిరస్మరణీయమని గ్రామీణ వైద్య మిత్ర బృందం సభ్యులు అన్నారు.బుధవారం లింబద్రి ద్వదశదిన కర్మ సందర్భంగా లింబద్రి చిత్రపటానికి పులామాలాలు వేసి నివాళులర్పించారు. అనతరం మాట్లాడుతు గ్రామంలో గత 60సంవత్సరాలుగా వైద్యసేవలు అందిస్తు 11న మృతిచెదటం బాదకరం అన్నారు.గ్రామిణి వైద్యునిగా ఎర్దండి, ములారం పూర్ గ్రామలలో ఉన్న ప్రతి ఇంటికి పేద మధ్యతరగతి కుటుంబాలకు తన జీవితాంతం సేవలందిస్తు, డబ్బులు ఇచ్చిన ఇవ్వక పోయిన వృత్తిని దైవంగా భావించి రవాణా సౌకర్యం సరిగా లేని రోజుల నుండి ఇప్పటివరకు, సేవలు అందిస్తూ ఆదర్శమైన జీవనం కోనసాగించారన్నారు.వైద్యమిత్రులు వారి ఇంటిలో ద్వాదశకర్మ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యుల్ని పరామర్శించి లింబద్రి మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఇక్కడ సీనియర్ గ్రామీణ వైద్యులు రాజేశ్వర్, మురళి, సుధాకర్, లక్ష్మణ్, రంజిత్, గంగ నరసయ్య, రాజశేఖర్, ఈశ్వర్,కోటగిరి రమేష్ కుంటుబ సభ్యులు ఉన్నారు.

## భూ రిసర్వే ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని కేశపుర్,కోజన్ కోత్తుర్ గ్రామలలో భుముల రి సర్వే ను ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ బుధవారం ప్రారంభం చేశారు. ఈసందర్భంగా భు రిసర్వేకు అందరు సహకారాన్ని అందించి సర్వే విజయవతం చేయ్యలన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్లు భోనగిరి స్వాతి,చల్ల రక్షిత,ఆర్ ఐ లు రేవంత్ రెడ్డి,సర్వేయర్ బర్గవి,నాయకులు భోనగిరి భుమేశ్,చల్ల పురుషోత్తం ,పంచాయతీ కార్యదర్శి రాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**-వేదమంత్రోచ్చరణమధ్య యజ్ఞ పుర్ణహృతి చేసిన అర్చకులు**
**-స్వామి వారికి ఓడిబియ్యం సమర్పించిన మహిళలు**
**-అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మపుర్ గ్రామంలో ప్రతి సవత్సరం వార్షికంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతాయి.బుధవారం గ్రామస్తులు దాతల సహకారం తో దేవలయకమిటీ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యణం ఎర్పాట్లు చేయగా అర్చకులు నగునూరి వెంకటేశ్వర చార్యులు కరకములచే స్వామి వారి కళ్యణం జరిగింది. ముదు రోజులు గా స్వామి వారి అలయం లో లోక కళ్యణం కోసం జరుగుతున్న యజ్ఞం పుర్ణహృతి.చేశారు.అనతరం అలయం లో అలయ బలిహరణ కార్యక్రమం నిర్వహించారు. అనతరం స్వామి వారిని ప్రత్యేక పల్లకి లో బజా బజంత్రిలతో ఎదుర్కొంటు వేదమంత్రో చరణ మధ్య స్వామి వారిని కల్యాణ మండపం లో కోలువుదిర్చి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మల కు కళ్యణం నిర్వహించారు.కళ్యణం అనతరం మహిళలు ఓడిబియ్యం సమర్పించారు.భక్తులు ప్రత్యేక మెక్కులు చెల్లించుకున్నారు.అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. అలయం వేంకటేశ్వర స్వామి వారిని భక్తులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బస శ్రావణ్,మాజీ ఎంపిపి నెరెళ్ళ దేవేంధర్, మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మరెడ్డి,అబివృద్ధి కమిటీ చైర్మన్ రాజేశు ని భుమరెడ్డి గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**-ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (22) :** ప్రభుత్వ పాఠశాలో నాన్యమైన విధ్య అందుతోదని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు అన్నారు. బుధవారం మండలం లోని బర్దిపుర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుగులోత్ పవన్ కళ్యాణ్ అధ్యక్షతన బడిబాట కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి బండారి మధు మాస్ అడ్మిషన్ క్యాంపెయిన్ ను ఉద్దేశిస్తు మాట్లాడుతు పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్న సుశిక్షితులైన,అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అంతేకాకుండా ఇప్పటికే



విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నప్పటికీ. వచ్చే విద్యా సంవత్సరం నుండి బడిలో చదివే పిల్లలందరికీ స్టూడెంట్ కిట్ మరియు ఉదయం పూట అల్పాహారం అందించనున్నారని. అదేవిధంగా పాఠశాలలో పిల్లల యొక్క చేరికలు పెరగాలని, మరియు గ్రామ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని పలు సలహాలు సూచనలు చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు రాకేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగం అమృత, ఉపసర్పంచ్ బింకర్ అఖిలేష్ ,వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ సంఘం సాగర్ ,వీడీసీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు రాకేష్, వేణుగోపాల్, సంపత్ ,మానస తదితరులు పాల్గొన్నారు.

# భారీ మొత్తంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**-ఒక్కరోజులోనే రూ.1.05 కోట్లకు పైగా చెక్కుల పంపిణీ**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్,22 :** కోరుట్ల పట్టణంలోని జీఎస్ గార్డెన్‌లో బుధవారం ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా 315 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,05,46,000 విలువైన చెక్కులు అందజేశారు.కోరుట్ల నియోజక వర్గంలో ఒక్కరోజులోనే ఇంత పెద్ద మొత్తంలో సహాయం అందించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలు ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని చెప్పారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరాంసాగర్, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులను నిర్మించిందని బీఆర్ఎస్ పాలనలో కాలే శ్వరం ప్రాజెక్టునాణ్యతపై సందేహాలు ఉన్నాయని విమర్శించారు.రాష్ట్ర అప్పుల భారాన్ని కూడా ప్రస్తావించారు.జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 1600 మందికి రూ.6.5 కోట్లకు పైగా సహాయం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందుతున్న వారికి ఈ నిధి ఎంతో ఉపయోగపడు తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రస్తావిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇళ్ల పథకం,రేషన్ కార్డుల మంజూరు, వంటి హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.కోండ్రికర్ల వంతెన నిర్మాణం త్వరలో ప్రారంభమ వుతుందనిటెండర్ ప్రక్రియ పూర్తయిం దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, సర్పంచు లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల గడిబురుజుల స్థలాల రక్షణ కోసం నిరసన దీక్ష ప్రారంభం




**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఏప్రిల్:22 :** కోరుట్ల పట్టణంలోని గడిబురుజుల (గ్రామకంఠ / ఆబాది) ఖాళీ స్థలాలను రక్షించాలనే లక్ష్యంతో అఖిలపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష ప్రారంభమైంది. ఈ స్థలాల్లో అవినీతికి పాల్పడిన రియల్టర్లు మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మాట్లాడుతూ గడిబురుజుల చారిత్రాత్మక ప్రాధాన్యతను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కోనేరును సంరక్షించడం ఇప్పటికే పూజలు జరుగుతున్న మైసమ్మ తల్లికి పూర్తి స్థాయి దేవాలయం నిర్మించడం అవసరమని కోరారు.అలాగే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ ప్రాంతంలో కూరగాయల మార్కెట్, పార్క్ ఏర్పాటు చేయాలని ప్రతి ఏడాది జరిగే మహిషాసుర మర్దిని ఉత్సవాలకు సంబంధించిన స్థలాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గడిబురుజుల ఖాళీ స్థలాలకు జారీ చేసిన VLTలను వెంటనే రద్దు చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.ఈ నిరసనకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ వైద్యులు డా. అనూప్ రావు, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బీజేపీ జిల్లా నాయకులు సుడవేని మహేష్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా గడిబురుజుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ గడిబురుజుల భూములను భూ అక్రమాల నుండి కాపాడాలని, జారీ చేసిన VLT లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటం పూర్తిగా ప్రజల హక్కుల కోసం కొనసాగుతుందని స్పష్టం చేశారు.వీఎల్టీలు పూర్తిగా రద్దు అయ్యే వరకు,అలాగే ఆ ప్రాంతంలో మార్కెట్ పార్క్ ఏర్పాటు అయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరిం చారు.ఈ సమస్య పరిష్కారానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు ఏకమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గడిబురుజుల భూములు కోరుట్ల ప్రజల సామూహిక ఆస్తి అని,వాటి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమం లో చెన్న విశ్వనాథ్, డా. పేట భాస్కర్, తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు, సుతారి రాములు, సయ్యద్ అన్వర్, ఎం.ఏ. ముజీబ్ రహ్మాన్, చింతా భూమేశ్వర్, షాహేద్ మహ్మద్ షేక్, పోతాని సత్యం, ఎన్. గంగాధర్, జక్కుల శంకర్, గణేష్, ఎం. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ -టెండర్ రద్దు చేనేత కార్మికుల విజయం

**-బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 22 :** చేనేత కార్మికుల పొట్టకొట్టేలా ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన పీఎంయు ఈ -టెండర్ నోటిఫికేషన్ ను హైకోర్టు రద్దు చేయడం చేనేత కుటుంబాల విజయమని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ పేర్కొన్నారు. రాష్ట్రంలో 17 వేలకు పైగా హ్యాండ్ లుమ్స్ ఉండగా, వాటిపై ఆధారపడి 40 వేల చేనేత కుటుంబాలు పని చేస్తున్నాయని, కానీ రాష్ట్ర ప్రభుత్వం బడా కాంట్రాక్టర్ల ఒత్తిడి మేరకు ప్రత్యేక జీవో ద్వారా ఈ -టెండర్ విధానం తెచ్చి చేనేత కార్మికుల పొట్ట కొట్టాలని చూసిందన్నారు. దీనిపై చేనేత కార్మికులు హైకోర్టును అశ్రయించగా న్యాయం జరిగింద న్నారు.గురుకుల విద్యా సంస్థలు, అన్ని ప్రభుత్వ శాఖలు,సంస్థలకు అవసర మయ్యే బెడ్ షీట్లు, కార్పెట్లు, టవల్స్ అన్నీ టెస్కో ద్వారానే తీసుకోవాలనే హైకోర్టు వెంటనే యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని ఎమ్మెల్సీ రమణ ప్రభుత్వాన్ని కోరారు.అలాగే, వస్త్రాల కొనుగోళ్ళ కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించి, చేనేత కార్మికులకు పని కల్పించాలన్నారు. ఇందుకోసం అవసరమైన నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేయాలనీ ఎమ్మెల్సీ ఎల్. రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 22 :** రైతులు ప్రభుత్వం వరి ధాన్యం కేంద్రాల్లో వరి ధాన్యం విక్రయించి సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా గ్రంధాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ అన్నారు బుధవారం మండలం లోని రాయపట్నం గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రం ను ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య,సర్పంచ్ రాందేని మోగిలితో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఐకేపీ కొనుగోలు సెంటర్‌లో రైతులు ఇబ్బందులు పడకుండా మంచినీరు అందుబాటులో ఉండే విధంగా తగుచర్యలు తీసు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో నాగారం గ్రామ సర్పంచ్ చిలుముల లక్ష్మణ్ రాయపట్నం ఉప సర్పంచ్ చిలుక రామన్న ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు వేముల రాజేష్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గటికే కమలాకర్,గ్రామ కాంగ్రెస్ నాయకులు, తనుగుల తిరుపతి ముక్కర అంజి, ప్రశాంత్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి ప్రకటించకపోతే ఉద్యమిస్తాం

**-పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్,22 :** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 లోపు పిఆర్సి ప్రకటించకపోతే ఉద్యమానికి దిగుతామని పిఆర్‌టియుటి ఎస్ జగిత్యాల జిల్లాశాఖ అధ్యక్షుడు బోయినిపల్లి ఆనంద్‌రావు,ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి హెచ్చరించారు.కోరుట్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐలాపూర్‌లో నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ (గణితం) బత్తుల రాజేశ్వర్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడారు.ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్ బిల్లులుగా దాదాపు రూ.13వేల కోట్లను ప్రభుత్వం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. అనంతరం బత్తుల రాజేశ్వర్ సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, గ్రామ సర్పంచ్ రామకృష్ణ, మండల విద్యాధికారి నరేష్,పిఆర్‌టియుటిఎస్ నాయకులు అబ్దుల్ వాజిద్, సర్ధాజ్ అహ్మద్,వెంకటేష్,ధరందీప్,తిరుపతి,అల్లగట్ట శ్రీనివాస్, అనుజ,నరేందర్,వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన గడిబురుజులు, కోనేరు భూముల పరిరక్షణకు పిలుపు



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 22 :** పట్టణంలోని చారిత్రాత్మక గడిబురుజులు కోనేరు వాటి పరిసరాల్లో ఉన్న గ్రామ కంఠ/ఆబాది భూములను పరిరక్షించుకోవాలని మైనారిటీ సీనియర్ నాయకులు ముజీబుర్ రహమాన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన చారిత్రాత్మక కట్టడాలు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురవుతున్నాయని భూ కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అవినీతి అక్రమాలకు పాల్పడి జారీ చేసిన వీఎల్‌టీలను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గడిబురుజుల పరిసర భూములను ప్రజా ప్రయోజనాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు వచ్చి పోరాడితేనే ఈ విలువైన ఆస్తులను రక్షించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు.పురాతన చారిత్రక సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరూ చైతన్యంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అంగన్వాడీలో పోషణ పక్వాడా



**చురకలు విలేకరి, కొడిమ్యాల,ఏప్రిల్ 22 :** కొడిమ్యాల మండలంలోని హిమ్మత్రావుపేట గ్రామంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో హిమ్మత్రావుపేట గ్రామ సర్పంచ్ అనసూయ, ఉప సర్పంచ్ పునుగోటి కృష్ణారావుల అధ్యక్షతన పోషణ పక్వాడ, అంగన్వాడి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల ప్రాజెక్టు ఏసీడీపీఓ అరవింద మాట్లాడుతూ తల్లులు పిల్లలకు మొబైల్ వాడకాన్ని తగ్గించి రేడియేషన్ బారి నుంచి కాపాడాలని, వారికి ఇళ్లల్లో ఆడుకునే ఆటలను ప్రోత్సహించి వారిలో జ్ఞానాన్ని పెంపొందించాలని, మొబైల్ వాడితే జరిగే నష్టాల గురించి పిల్లలకి చెప్పి వారిలో మార్పులు తీసుకురావాలని మొబైల్ వాడకంతో వారి బాల్యాన్ని వారు కోల్పోతారని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు శిరీష, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమా మహేశ్వరి, ఎంఎలా హెచ్ పీ నవనీత, ఏఎన్ఎం రాజశ్రీ, అంగన్వాడి టీచర్స్ రాజమణి, పుష్ప, సుశీల, మౌనిక, ఆశా కార్యకర్త, అంగన్వాడి హెల్పర్లు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ రద్దు కోసం నేడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పాదయాత్ర

**-పోతిరెడ్డిపేట నుండి హుజురాబాద్ వరకు పాదయాత్ర చేయనున్న ఎమ్మెల్యే కౌశిక్**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఏప్రిల్ 22 :** హుజురాబాద్ మండలం సిర్సపల్లి వద్ద ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డును రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ మండలంలోని పోతిరెడ్డిపేట నుండి హుజురాబాద్ లోని అంబేద్కర్ కూడలి వరకు స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గురువారం పాదయాత్ర చేయనున్నారు.వేసవి అయినందున పాదయాత్ర సాయంత్రం 4 గంటలకు పోతిరెడ్డిపేటలోని పోచమ్మ గుడి నుండి పాదయాత్ర ప్రారంభం కానుంది. సుమారు 8కిలోమీటర్లు పాదయాత్ర అయన చేయనున్నారు. రాత్రి 8గంటలకు పాదయాత్ర అంబేద్కర్ కూడలి వద్ద పాత్రయాత్ర ముగియనుంది.




**డంపింగ్ యార్డు ప్రకటనతో భగ్గుమన్న హుజురాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డ్ ప్రతిపాదించింది.పూర్వ కరీంనగర్, వరంగల్ జిల్లాల నుండి చెత్తను ఇక్కడికి తరలించి వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ద్వారా విద్యుదుత్పత్తి చేయాలని నిర్ణయించారు.ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో ఈ ప్లాంట్ నిర్మించనున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే భూసేకరణకు ఆదేశాలు కూడా ప్రభుత్వం జారీ చేసింది.ఐతే డంపింగ్ కమ్‌వేస్ట్‌టూ ఎనర్జీ ప్లాంట్‌తో కాలుష్యం వస్తుందని,గతంలో హైదరాబాద్ లోని జవహర్ నగర్లో ఇలాంటి ప్లాంట్ ఏర్పాటు చేసారని,అక్కడ జనం ఇబ్బందులు పడుతున్నారని డంపింగ్ యార్డ్ రద్దుచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా ఐక్య కార్యాచరణ సమితి ఏర్పడింది. జెఏసి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి.

**గట్టిగా పోరాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్**

హుజురాబాద్లో డంపింగ్ యార్డు రద్దు కోసం జెఏసి ఆధ్వర్యంలో సుమారు నెల రోజుల నుండి పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతున్నా విషయం తెలిసిందే.డంపింగ్ యార్డు రద్దు కోసం ఇప్పటికే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారు.హుజురాబాద్‌లో ఒక రోజు బంద్‌కు పిలుపునిచ్చి విజయవంతం చేసారు.జెఏసి శిబిరం వద్ద 24 గంటల దీక్ష చేసారు.ఆయా గ్రామాల్లో డంపింగ్ యార్డ్ వద్దంటూ సభలు నిర్వహించారు.కరీంనగర్‌లో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాను కలిసి వినతి పత్రం సమర్పించారు. కాగా ప్రస్తుతం తాజాగా పాదయాత్ర ద్వారా డంపింగ్ యార్డ్ వలన కలిగే అనర్థాలపై చైతన్యం చేయడంతోపాటు ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు సన్నద్ధమయ్యారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డంపింగ్ యార్డును అంగీకరించమని,తన ప్రాణం పోయినా డంపింగ్ యార్డును కట్టనివ్వనని, ఎంతకైనా పోరాడతానని అయన బహిరంగంగా చెప్తున్నారు. సి ఎం రేవంత్ రెడ్డి దీన్ని స్వయంగా ప్రతిపాదించారని, అయన దీన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ కాంట్రాక్టు పనులు ఎవరు చేపట్టవద్దని, పనులను అడ్డుకుంటామని కూడా ఎమ్మెల్యేకౌశిక్ తీవ్రంగా హెచ్చరించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, అలాగే మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని కూడా కౌశిక్ కోరారు. డంపింగ్ యార్డ్ ప్రజల ఎజెండాగా,రాజకీయ పార్టీల ఎజెండాగా మారడంలో జె ఏ సి తో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కీలకంగా వ్యవహరిస్తున్నారు.

# కిషన్ రావుపై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**-స్టేషన్ ఇన్చార్జి ఏఎస్ఐ శ్రీనివాస్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22 :** గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కల్వకుంట కిషన్ రావుపై చతిస్గడ్‌కు చెందిన కూలీ పనిచేసే శైలేంద్ర అనే యువకుడు మంగళవారం గుణపంతో తలపై దాడి చేసి కొట్టడంతో ఆయన తల పగిలి తీవ్ర రక్తస్రావమై స్పృహ తప్పి పడిపోయినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు,వెంటనే అతన్ని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లోని అశ్విని హాస్పిటల్కు తరలించారు.అక్కడి వైద్యులు ఆయనకు వైద్య పరీక్షలు



నిర్వహించి వైద్యము చేస్తున్నారు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కోక్కు పద్మ ప్రోత్సహించడం వల్లనే కూలీ శైలేంద్ర తన కుమారుడు కిషన్రావు పై అకారణంగా గుణపంతో దాడి చేసి కొట్టాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది ఆమె పిర్యాదు మేరకు ఎఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.కొక్కు పద్మ కిషన్ రావులకు కాంపౌండ్ వాల్ నిర్మాణం విషయంలో మంగళవారం గొడవ జరిగిందని ఈ సందర్భంగా కిషన్ రావు కూలి శైలేంద్ర పట్ల దురుసుగా ప్రవర్తించినందునే ప్రతీకారంతో శైలేంద్ర గుణపంతో దాడి చేసి ఉండవచ్చు అని పలువురు అనుమానిస్తున్నారు.గంభీరావుపేట సర్పంచ్ పద్మ భర్త మల్లు గారి నర్సాగౌడ్,వార్డు సభ్యులు దేవసాని కృష్ణ,గ్యార దేవరాజు ఈరవేణి నరేష్ మాజీ ఉపసర్పంచ్ బాలయ్య,వివిధ పార్టీలకు చెందిన నాయకులు అశ్విని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిషన్రావును అతని భార్యను పరామర్శించారు.అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామి,డాక్టర్ జి అభినయ్‌లతో మాట్లాడి కిషన్ రావుకు మెరుగైన వైద్యం అందించాలని వారు కోరారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-అనుభవం లేని డ్రైవర్ లతో నడిపంచాడంతో బస్సు ప్రమాదం**

**-ఆర్టీసి కార్మికులకు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతుగా ఉంటుంది**

**-తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 22 :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం



వెంటనే పరిష్కరించాలని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నానని ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తెలంగాణ జాగృతి వారికి అండగా ఉంటుందని.ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేసి, ఉద్యోగులకు ప్రభుత్వ హోదా కల్పించాలని.? అదేవిధంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు అన్నారు. ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను నివారించాలాని సమ్మె ద్వారా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేస్తుందని వారు అన్నారు. ప్రభుత్వం పట్టింపులకు పోయి అనుభవం లేని వారితో బస్సులు నడిపిండంతో కరీంనగర్ లో ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇది ఇలాగే కొనసాగితే అనుభవం లేని డ్రైవర్ లతో బస్సులు నడిపిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంటుందని అనుభవం డ్రైవర్ లతో బస్సులు నడిపించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ లను పరిష్కారం చెయ్యాలని తెలంగాణ జాగృతి ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## దోమ్మాటి నరసయ్య దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22 :** ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య దంపతులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాహ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం శుభాకాంక్షలు తెలిపారు.నరసయ్య దంపతులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు తినిపించి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్ గంట చిన్న లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి గంట బుచ్చా గౌడ్‌లు పాల్గొని నర్సయ్య దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపసర్పంచ్ రాంచంద్రారెడ్డిని పరామర్శించిన నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22 :** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పూరెల్లి రామచంద్రారెడ్డి అనారోగ్య పరిస్థితుల కారణంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ భర్త మల్లు గారి నర్సా గౌడ్ సముద్రా లింగాపూర్ సర్పంచ్ మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు గంగసాయవ్వ భర్త ఆర్ఎంపి వైద్యులు రాజా రామ్ తిమ్మాపూర్ సర్పంచ్ అందె సుభాష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి తదితరులు ఆస్పత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

## మీ పిల్లలు స్విమ్మింగ్‌కు వెళ్తే జాగ్రత్తగా గమనించాలి

**-ఈత సరదా విషాదం కారాదు**

**-ఎల్లారెడ్డిపేట ఎస్సై కే.రాహుల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22 :** వేసవిలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లలు, యువకులు ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువల వద్దకు వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోతున్నారని, అందరూ ఈతకు వెళ్లిన వారిపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి కోరారు. ఈత సరదా విషాదంగా మారకూడదని తెలిపారు. ఈత రానివారు బావులు,చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు.అనుకోని సంఘటన జరిగితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని, ఈ విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎస్సై తెలిపినారు.

# కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు అత్యంత శుభ పరిణామం

**-మాజీ ఎంపీ బి .వినోద్ కుమార్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 22 :** ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా కేసీఆర్ ,హరీష్ రావు తదితరుల పై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని హై కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం.ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిన రోజే ఆ రిపోర్టు న్యాయస్థానాల్లో నిలవదని చెప్పాము.ఘోష్ కమిటీ విచారణ సందర్భంగా సహజ న్యాయ సూత్రాలేవీ పాటించలేదు.ప్రాజెక్టు కు సంబందించి ఎక్స్పర్ట్స్ కమిటీ నివేదిక ను వక్రీకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి ఇచ్చిన సమాధానాన్ని ఘోష్ కమిటీ నివేదిక లో పొందుపరచలేదు.అనేక సాంకేతిక లోపాలు ఈ రిపోర్టు లో ఉన్నందున ఆ రిపోర్టు కోర్టు లో నిలవదని ఆ రోజే చెప్పాం.కాళేశ్వరం ప్రాజెక్టును ఎన్నో గంటలు మధనం చేసి కేసీఆర్ రూపొందించారు .కాళేశ్వరం అంటే ఓ మేడిగడ్డ కాదని ఎన్నొ సార్లు హరీష్ రావు సహా మేమంతా చెబుతూనే ఉన్నాం.గోదావరి వెంబడి కాంగ్రెస్ శ్రీరామ్ సాగర్ తప్ప కాంగ్రెస్ టీడీపీ లు ఒక్క ప్రాజెక్టు కట్టలేదు.కేసీఆర్ సీఎం అయ్యాకే గోదావరి మీద తొమ్మిది పది బ్యారేజ్ లు కట్టుకున్నాం.వందల టీఎంసీ ల గోదావరి నీళ్లను ఒడిసి పట్టుకున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం అర్థం కావడానికి రెండున్నరేళ్ల సమయం పట్టింది.మేడిగడ్డ లేక పోతే కరువు కాలంలో ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతుంది.కేసీఆర్ హయంలో మిడ్ మానేరులో ఎండా కాలం లో నీళ్లు కనిపిస్తే ఇపుడు మాయమయ్యాయి. ఎల్నినో ప్రభావంతో వచ్చే వానాకాలం వర్షపాతం తక్కువ ఉంటుందని హెచ్చరికలు రావడంతోనే రేవంత్ రెడ్డి మేడిగడ్డకు కదిలారు.మేడిగడ్డను రిపేర్ చేయకపోతే వర్షాలు సరిగా లేకుంటే ఉత్తర తెలంగాణకు తాగేందుకు కూడా నీళ్లుండవు.రేవంత్ రెడ్డి కి తిట్ల వర్షం తప్ప ఏదీ చేతకావడం లేదు.ఇక నైనా తిట్లు తగ్గించి పాలనపై దృష్టి పెట్టాలి. మేడిగడ్డ పిల్లర్ల కు రిపేర్ చేయకుండా అలాగే ఉంచితే బ్యారేజ్ వరదల్లో కొట్టుకుపోతుందని రేవంత్ భావించి నట్టుంది.అక్కడ భూకంపం వచ్చినా మేడిగడ్డ పిల్లర్లు మిల్లీమీటర్ కూడా కదలలేదు.అన్ని బ్యారేజ్ లు దృఢంగా చెక్కు చెదర కుండా ఉన్నాయి.కాంగ్రెస్ నేతలు ఇక నైనా తెలంగాణ సోయితో ఆలోచించాలి. కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ నేతలు కుళ్ళు ఆలోచనలు మాని తెలంగాణ సాగు తాగునీటి ప్రయోజనాల పై దృష్టి సారించాలి కర్నాటక ప్రభుత్వం ఆల్ మట్టి ప్రాజెక్టు విస్తరణ కోసం భూ సేకరణ కోసం లక్ష కోట్ల రూపాయలు కేటాయించింది. రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ప్రభుత్వ విధానాలను పోల్చుకుని కాళేశ్వరంకు ఎంత తక్కువ ఖర్చయ్యిందో ఆలోచించాలి.నదీ గర్భాన్నే కాళేశ్వరం బ్యారేజ్ ల్లో నిలువ ఉంచే గొప్ప ఆలోచనను కేసీఆర్ చేశారు. కాళేశ్వరం అంటే ఎన్నో రిజర్వాయర్లు ,టన్నెళ్ల సముదాయం.హై కోర్టు తీర్పు తర్వాతనైనా రేవంత్ రెడ్డి తిట్లు మాని రెండున్నరేళ్లు కుర్చీ కాపాడుకుని మేడిగడ్డ పిల్లర్లకు మరమ్మత్తులు చేయాలి.రేవంత్ కుర్చీకి కాంగ్రెస్ నేతల నుంచే ప్రమాదం ఉండవచ్చు.ఇకనైనా మంచి ఆలోచనలతో రేవంత్ మంచి పేరు తెచ్చుకునే ప్రయత్నం చేయాలి. మేడిగడ్డ పిల్లర్లు కుంగడాన్ని యాక్ట్ ఆఫ్ గాడ్ గా భావించాలి.కొన్ని కోట్లు రిపేర్ కు ఖర్చయితే ఖర్చు కావచ్చు. తెలంగాణ విశాల ప్రయోజనాల దృష్ట్యా ఆ మొత్తం తక్కువే ప్రెస్ మీట్ లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి .దేవీప్రసాద్ ,బీ ఆర్ ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు కళ్యాణ్ రావు ,కిరణ్ ,వేణుగోపాల్ రావు ,ప్రవీణ్ పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలో ఉన్న ఆవుకు దక్కని జాతీయ హోదా

**-గోరక్షకుల ముసుగులో చట్టాన్ని అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోండి**

**-జిల్లా కలెక్టర్ కు, పోలీసు కమిషనర్ కు.. ఎంఐఎం నేత గులాం అహ్మద్ విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 22 :** బిజెపి పార్టీ మూడుసార్లు వరుసగా అధికారంలోకి వచ్చిన పార్లమెంట్లో రెండుసార్లు పూర్తిస్థాయిలో మెజారిటీ ఉన్న ఆవును జాతీయ జంతువుగా ప్రకటిస్తూ పార్లమెంట్లో బిల్లు ఎందుకు పెట్టలేదని,జాతీయ హోదా దక్కేట్లు ఎందుకుకృషి చేయలేదో,బిజెపి నేతలు, కేంద్ర ప్రభుత్వ పెద్దలు,హిందూ సమాజానికి సమాధానం చెప్పాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో సవాల్ చేశారు.దేశం నుంచి గోమాంసాన్ని విదేశాలకు ఉత్పత్తి చేసే మల్టీ నేషనల్ కంపెనీలను మూసివేసే దమ్ము నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు.మల్టీ నేషనల్ కంపెనీలను మూసివేసే దమ్ము లేదు కానీ,ఆవుపేరుతో అసత్యాలను ప్రచారం చేస్తూ కేవలం బక్రీద్ మాసం వచ్చిందంటే,ముస్లింలను టార్గెట్ చేయడం బిజెపి నేతలకు అలవాటై పోయిందన్నారు.గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని,కావాలని దాష్టీకాన్ని ప్రదర్శించే వారిపై..చర్యలు తీసుకోవాలని..వచ్చే నెలలో ఈదుల్ అజ్హా బక్రీద్ పండుగ నిర్వహణకై సహకరించాలని జిల్లా కలెక్టర్కు, పోలీసు కమిషనర్కు విజ్ఞప్తి చేశారు.ఇప్పటి నుంచే జిల్లావ్యాప్తంగా వారసంతల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి,ఆవులను వారసంతంలోకి అనుమతించకుండా, ఆవుల క్రయవిక్రయాలు జరగకుండా నిరోధించాలని, దీనిపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అవగాహన సదస్సు లు వారసంతల వద్ద ఏర్పాటు చేయాలని, ఫ్లెక్సీలతో ప్రచారాన్ని నిర్వహించాలని కోరారు. బక్రీద్ లో ఖుర్బానీ ఇచ్చే జంతువుల్లో ఆవులు, చిన్న దూడలు,జింకల వంటివి లేకుండా జాగ్రత్తలు వహించాలని..ఆరోగ్య కరమైన జంతువులు ఉండేట్లు, ఖచ్చితం గా పశువుల డాక్టర్ ధ్రువీకరించిన సర్టిఫికెట్ ఉండేట్లు చూసుకోవాలని, చట్ట పరిధిలో ఉంటూ పండుగ జరుపుకోవాలని,చట్టాన్ని అతిక్రమించే పనులు చేయొద్దని,శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరిం చాలని ముస్లిం సమాజానికి పిలుపు నిచ్చారు.పశువుల డాక్టర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు వారసంతల్లో అందుబాటులో ఉండేట్లు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.జంతువులు రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు ఆపితే వారికి సహకరించాలని,గోరక్షకుల ముసుగులో దుండగులు ఆపినచో తక్షణమే 100కు కాల్ చేయాలని, సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు.గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అల్లరి మూకలను ఉక్కుపాదంతో అణచి వేయాలని సీపీకి విజ్ఞప్తి చేశారు.ముస్లిం ల పరంగాతాము ప్రభుత్వానికి, పోలీసు లకు ఎల్లవేళలా సహకారం అందిస్తా మని పేర్కొన్నారు.కానీ గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లో తీసుకొని సోషల్ మీడియాలో అభూత కల్పనలతో కల్పితాలు సృష్టించి,గొడవలకు కారణ మయ్యే వారిపై,ప్రశాంతమైన వాతా వరణాన్ని చెడగొట్టే మూకల కదలికలపై నిఘాపెట్టి,నియంత్రించాలన్నారు. గతంలో గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని, వాహనాలను కొందరు తనిఖీ చేపట్టారని వీరికి వాహనాలను తనిఖీ చేసే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఎవరికైనా ఎలాంటి అభ్యంతరం ఉన్నచో పోలీసులను సహాయం కోరి వారికి నివేదించాలి కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టాలని ప్రయత్నించడం సరికాదన్నారు.

# యామపుర్‌లో ఉచిత మెడికల్ క్యాంపు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని యామపుర్ గ్రామంలో ఇబ్రహింపట్నం ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో బుధవారం ఉచిత మెడికల్ క్యాంపును ఎఎన్ ఎం రామగిరి సుప్రియ నిర్వహించారు.



ఈసందర్భంగా గ్రామస్తులకు సాదరణ పరిక్షలను చెసి మందులు,ఓ ఆర్ ఎస్ ద్రవం ప్యాకెట్లు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపు ను సి హెచ్ ఓ సుల్తానా పరిశీలించారు. అనతరం గ్రామంలో అరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్ళి ఫీవర్ సర్వే నిర్వహించారు.పరిసరాలను పరిశిలించి నిటినిల్వలను ఉంచుకోకుండ ఉండేందుకు అవగాహన కల్పించారు. వేసవి దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈకార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి నవిన్,ఆశలు రాధ ,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కోర్కల్ వాగులో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలి

**-గ్రామస్తులు, ట్రాక్టర్ యజమానుల ధర్నా**



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 22 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామ శివారులో గల మానేరు వాగులో ఇసుక రీచ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ట్రాక్టర్ యజమానులు, గ్రామస్తులు భారీ నిరసన చేపట్టారు.గత కొంతకాలంగా రీచ్ అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టర్ల నమ్ముకుని జీవిస్తున్న వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కిస్తీలు కట్టలేక, కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు.ప్రభుత్వం స్పందించి తక్షణమే ఇసుక క్వారీకి అనుమతులు ఇవ్వాలని,లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కోర్కల్ ఇసుక రీచ్ అంశంపై రెవెన్యూ,మైనింగ్ శాఖ అధికారులు వినతి పత్రాలు అందజేస్తామని తెలియజేశారు.ధర్నా వద్దకు చేరు కున్న పోలీసులు ఎవరికి ఏలాంటి ఇబ్బందు లేకుండా నిరసన వ్యక్తం చేయాలని వారి సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యాజమాన్యాలు డ్రైవర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి జయంతిని జరపండి

**-జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మార్కు లక్ష్మణ్ గాండ్ల మోహాన్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 22 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు కమాన్ పూర్ రామగిరి గోదావరిఖని సుల్తానాబాద్ మండలాల్లో నేడు శ్రీ శ్రీ మహర్షి భగీరథ జయంతిని ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మరుకు లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గతంలో సగరులు ఉప్పరులు అనేకమైన ఇబ్బందులు పడుతూ జీవనం సాగించేవారని భావన కార్మిక కూలీలుగా ఇతర పనులలో జీవనం సాగించేవారని నిజానికి సగర చక్రవర్తుల వంశానికి చెందిన సగర మూల పురుషుడు భగీరథుడు ఆయన జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి కలెక్టర్ల ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లాలోని సగర కులస్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మాకు లక్ష్మణ్ గాండ్ల మోహన్ కోరారు.

# పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన ఆరెల్లి మల్లేష్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 22 :** పెద్దపల్లి మున్సిపల్ నూతన చైర్మన్ నూగిల్ల మల్లన్నను తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, పాత్రికేయులు కుషనపల్లి సహకుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.బుధవారం పెద్దపల్లి మున్సిపల్ ఆఫీస్‌లోని చైర్మన్ ఛాంబర్‌లో మల్లన్నను కలిసి మొక్క అందజేశారు.ఈ సందర్భంగా ఆరెల్లి మల్లేష్ మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రం లోనే నంబర్ వన్ దిశగా అభివృద్ధి చేయాలని మున్సిపల్‌చైర్మన్ నూగిల్ల మల్లన్నను కోరారు.ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ యంత్రాంగం చురుగ్గా వ్యవహరించాలని,పట్టణ సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

# క్రమశిక్షణ,కఠిన శ్రమతోనే లక్ష్యాన్ని సాధించగలుగుతాం

**-ఆర్మీ, పోలీస్ కానిస్టేబుల్ శిక్షార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 22 :** క్రమశిక్షణతో కూడిన కఠిన పరిశ్రమ ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతామని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా గ్రామీణ యువత కోసం ఆర్మీ,అగ్ని వీర్, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగంకోసం నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సేవా భారతి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో అగ్నివీర్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం కోసం గ్రామీణ ప్రాంత యువతకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గత నెల రోజులుగా జగిత్యాల వాల్మీకి ఆవాసంలో 21 మంది ఎంపిక చేసిన యువకులకు శారీరక శిక్షణతో పాటు పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు వివిధ అంశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు సేవభారతి నుండి స్టడీ మెటీరియల్ ను ఉచితంగా విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణ తో కఠిన పరిశ్రమ చేయాలని సూచించారు.

ఎంతో ఖర్చుతో కూడిన శిక్షణను వసతి, భోజనంతో పాటు దుస్తులు, షూస్, స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. దేశభక్తి జాతీయ భావాలను పెంపొందించుకొని దేశ రక్షణ కోసం యూనిఫామ్ సర్వీస్ లో చేరాలనే లక్ష్యంతో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంత యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షులు ఎస్ వి సుబ్రహ్మణ్యం,ఆవాస కమిటీ సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి, సేవా భారతి నిర్వాహకులు బొమ్మెర సత్యనారాయణ, శిక్షకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల,పెన్షనర్ల నిరాహార దీక్ష

**-51 శాతం ఫిట్మెంట్‌తో వెంటనే పిఆర్సీ అమలు చేయాలి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 22 :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాలలో నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్ పేర్కొన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్టేట్ టీచర్స్ యూనియన్ ద్వితీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మచ్చ శంకర్ మాట్లాడుతూ. ఈ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తమ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే 90 రోజుల్లో ఘనమైన పిఆర్సి ప్రకటిస్తామని, పెండింగ్ డిఏలను విడుదల చేస్తామని, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని, సిపిఎస్ రద్దు చేస్తామని వంటి హామీలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఎటువంటి పరిష్కారం చూపకపోవడం పట్ల రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందని తెలిపారు. ఈ ఉద్యమంలో ఎస్టియూ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 51 శాతం ఫిట్మంట్ తో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలనీ, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని సమావేశం తీర్మానించింది.. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, నంద్యానాయక్,, గుండెల నరేష్, తిరుపతి చారి, మురళి, వివిధ మండలాల నాయకులు కృష్ణ, జమీరోద్దీన్, నరేందర్, రాజ్ కిరణ్, గంగాధర్, విష్ణు తదితరులున్నారు.

## ప్రధాని మోడీపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తున్నాం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 22 :** తమిళనాడులో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ ఐ సి సి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీని ఉగ్రవాదిగా, దక్షిణాది రాష్ట్రాల హక్కులను హరించి వేస్తున్నాడని పేర్కొనటాన్ని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు తీవ్రంగా ఖండించారు. బుధవారం రాజు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ సబ్ కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే పాలన విధానంతో అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని ఈ విధంగా పేర్కొనటం సరికాదని,ఇది మోడీని మాత్రమే అవమానించడం కాదని 140 కోట్ల మంది భారతీయులను అవమానించడమేనని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు, దేశద్రోహులకు ఊతమిచ్చే ఈ కాంగ్రెస్, దాని అధ్యక్షుడు ఖర్గే ప్రధాని మోడీకి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, చెట్ల గంగాధర్,నరేందుల శ్రీనివాస్, వేముల దేవ రాజం,ఎడమల వెంకట్ రెడ్డి, బొందుకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ యువకుడి అరెస్టు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 22 :** గంజాయి తరలిస్తున్న మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన ఈసారపు ప్రణీత్ కుమార్ ను బుధవారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ధర్మపురి ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి గంజాయి తాగడానికి అలవాటు పడి బుధవారం గంజాయి తీసుకుని ధర్మపురి ప్రాంతంలోని హెచ్పి. పెట్రోల్ బంకు దగ్గర గంజాయితో ఉన్నాడని ముందస్తు సమాచారం అందుకున్న ఎస్ఐ మహేష్ తమ సిబ్బంది తో వెళ్లి చాకచక్యంగా పట్టుకున్నారు. ప్రణీత్ ను విచారించిన తర్వాత అతడి దగ్గర 60 గ్రాముల నిషేధిత గంజాయి ని స్వాధీన పరచుకుని పంచుల సమక్షంలో సీజ్ చేసి నిందితుడి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.మహేష్ తెలిపారు. మాదకద్రవ్యాలు సేవిస్తూ లేదా తరలిస్తూ పట్టుబడిన ఉపేక్షించేది లేదని కట్టు దిట్టంగా కేసులు చేస్తామని గంజాయిని అరికట్టడమే ప్రధాన ధ్యేయమని ఎస్ఐ మహేష్ తెలిపారు.

## చండీగఢ్ పర్యటించనున్న మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 22 :** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ నెల 25న చండీగఢ్ పర్యటించనున్నారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నిర్వహించనున్న చింతన్ × శివిర్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన వెళుతున్నారు. ఈనెల 25 హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి రాత్రి 7-30 గంటలకు బయలుదేరుతారు. రాత్రి 10:15 గంటలకు చండీగఢ్లోని షహీద్ భగత్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. మంత్రి పర్యటన దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చండీగఢ్ ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు అధికారిక సమాచారాన్ని అందజేశారు.

## తెలంగాణ రాష్ట్ర జీవధార కాళేశ్వరమే

**-కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యాలు మానుకోవాలి**

**-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 22 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు, లాంటిదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతా బోగస్ అని, చెత్తబుట్టలో వేయాల్సిందే దుయ్యబట్టారు. కమిషన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బ తీయాలనే రేవంత్ రెడ్డి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టిన హైకోర్టు తీర్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పునుగోటి కృష్ణరావు, పెద్ది రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద జయంతి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

**-అధికారులకు పలు సూచనలు చేసిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్**



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 22 :** కొండగట్టు అంజన్న ఆలయంలో మే నెల 11,12,13తేదీలలో వైభవంగా నిర్వహించనున్న పెద్ద జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను బుధవారం జగిత్యాల డిఎస్పీ రఘుచందర్,ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి తో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ అంజన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని ఆలయ ఈఓ అంజనారెడ్డిని కోరారు.డిఎస్పీ ఈఓలు అన్నదాన సత్రం,కల్యాణ కట్ట, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ నీలం రవి,ఎస్ఐ నరేష్,ఇంచార్జి డీఈ రఘునందన్,ఏఈఓ హరిహరనాథ్, సూపరిండెంట్లు సునీల్ చంద్రశేఖర్, స్థానాచారి కపిందర్,ఉపప్రధాన అర్చక చిరంజీవి స్వామిలు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో రేచపల్లి వాసి ప్రతిభ



**చురకలు విలేకరి, బీర్పూర్,ఏప్రిల్ 22 :** సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామం మేడారం తండాకు చెందిన భూక్య శ్రీవిద్యా అనే విద్యార్థి జెఈఈ మెయిన్స్ ప్రతిభ కనబర్చి 15870 ర్యాంకు సాధించింది. శ్రీచైతన్య కళాశాల యాజమాన్యం ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

**-రైతులు ఎవరు అధైర్య పడొద్దు**
**-చివరికింది వరకు కొనుగోలు చేస్తాం**
**-ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 22 :** రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్,వ్యవసాయ మార్కెట్, కదంబపూర్, సుద్దాల, రేగడి మద్దికుంట గ్రామాలలో సింగిల్ విండోల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలో 1500 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారని తెలిపారు.మండలంలో రైతుల మక్కలు అధికంగా పండించారని మక్కలు కొనుగోలు కేంద్రాన్నివ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసేందుకు వీలులేదని త్వరలోనే స్థలం చూసి కొనుగోలు కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేస్తామని అన్నారు.రైతులు ఎవరు అధైర్య పడవద్దని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో కొనుగోలు చేపడుతోందని సుల్తానాబాద్ మండలంలోని 16కోట్ల పై చీలికు బోనస్ రైతులకు వచ్చిందని తెలిపారు. గత వర్షాకాలంలో 8 కోట్ల 71 లక్షలు వచ్చాయని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారని అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలువు దోపిడి చేశారని 15 కిలోల నుండి 20 కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయాలని అలాంటివి ఏవి లేకుండా నేడు ఐదు పసళ్ళు గింజకటింగ్ లేకుండా కొను గోలు చేశామని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి 15% మ్యాచర్ వచ్చేలా చూడాలని కోరారు. సంబంధిత జిల్లా కలెక్టర్ వ్యవసాయ సింగల్ విండో తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని రైతులు ఎవరు ధైర్యపడవద్దని రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు అలాగే రైతుల వివిధ రకాల ధాన్యానికి సంబంధిత రేట్లను సూచించే పట్టికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజ కొనుగోలు చేస్తామని ఆ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, పన్నాల రామన్న,చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్,మాజీ ప్రజాప్రతి నిధులు రైతులు పాల్గొన్నారు.

# “ఉపేందర్ రెడ్డి సార్”కు కన్నీటి వీడ్కోలు

**-హుజురాబాద్ విద్యార్థులపై చెరగని ముద్ర వేసిన ఉపేందర్ రెడ్డి సార్**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

రెండు దశాబ్దాలపాటు హుజురాబాద్ విద్యార్థులపై చెరగని ముద్రవేసిన గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు పసిక ఉపేందర్ రెడ్డిసార్‌కు అయన అభిమానులు,శిష్యులు,బంధువులు, మిత్రులు, అభిమానులు బుధవారం హనుమకొండలో కన్నీటి వీడ్కోలు పలికారు.ఉపేందర్ రెడ్డి గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం మృతి చెందగా అయన పార్థివ దేహం రాత్రి 10.20 గంటలకు హనుమకొండలోని అయన నివాసానికి చేరుకుంది. అయన పార్థివదేహాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు.పార్థివ దేహాన్ని చూసి కుటుంబసభ్యులు బంధువులు గుండెల విసేలా రోదించిన తీరు ప్రతి ఒక్కరిని కంట తడి పెట్టించింది. హనుమకొండ లో కె యూ క్రాస్ రోడ్డు నుండి వికాస్ నగర్‌లోని స్మశాన వాటిక వద్దకు అయన అంతిమ యాత్ర జరిగింది. ఉపేందర్ రెడ్డి సతీమణి సుభాషిణిని పలువురు పరామర్శించారు.ఉపేందర్ రెడ్డికి ఇద్దరు కుమార్తెలు.కుమారులు లేకపోవడంతో..కుమార్తెలు కవిత (రంగ),స్వప్న అంతిమ యాత్రలో కుండ పట్టుకుని దండలు వేసుకుని నడవడం, అంతిమ సంస్కారం నిర్వహించడం అందరిని కంట తడి పెట్టించింది. హుజురాబాద్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు,శిష్యులు ఉపేందర్ రెడ్డి మృతదేహాన్ని చూసి కంటతడిపెట్టుకు న్నారు.ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అయన వల్లే తాము నేడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డామని, అయన సరళమైన పద్దతిలో విద్యా బోధన చేసేవారని,అందరిని ప్రేమతో పలకరించేవారని, తరచుగా తమకు కాల్ చేసే వారని, తమ కుటుంబంలో సోదరులు శ్రీనివాస్, నరేందర్, రేవతి లను కూడా గుర్తు చేసేవారని, పిల్లలు ఏం చేస్తున్నారు అని కూడా అడిగేవారని తహసీల్దార్ పోతిరెడ్డి రవీందర్ గుర్తు చేసుకున్నారు. అయన హుజురాబాద్ విద్యార్థులు అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆరోజుల్లో హుజురాబాద్లో ప్రయివేటు ఉన్నత పాఠశాలలు లేవని, ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ..ఎంతో శ్రద్ధతో విద్యా బోధన చేసారని,నేటి కార్పొరేట్ పాఠశాలా మాదిరిగా విద్యార్థులను తీర్చిదిద్దారని,ఇందులో నాటి ఉపాధ్యా యుల కృషి మరువలేనిదని అన్నారు. విశ్రాంత డిప్యూటీ డీఈవో ఆలేటి మదన్ మోహన్ రెడ్డి,విశ్రాంత ఉపాధ్యా యులు రామకృష్ణారెడ్డి, రాధా కిషన్, ఎర్రం పాపిరెడ్డి, మల్లారెడ్డి, ఒంటెల రమణా రెడ్డి, విశ్రాంత లెక్చరర్ రామ్ రెడ్డి, రవిశంకర్ శుక్లా, నారాయణ రెడ్డి, తహసీల్దార్ పోతిరెడ్డి,రవీందర్, పొన్నోజు సంతోష్,లాల్ మహమ్మద్,న్యాయవాది కేతిరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిపి తొగరు సదానందం,సబ్బని రవీందర్, కళాధర్,ఎంపటి సుధీర్,కిషోర్, వైద్యుల రమణ రెడ్డి,విద్యుత్ శాఖ ఎస్ ఈ పురమ శ్రీకాంత్,ఉపాధ్యాయిని కేతిరి భాగ్యరేఖ,ఉపాధ్యాయుడు కృష్ణ కుమార్ నాయుడు ఉపేందర్ రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలి

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 22 :** వీణవంక మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారం భించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్ద ధర పొందాలని సూచించారు. మిల్లర్లు ఎవరైనా రైతుల ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. అలాగే కనపర్తి, బ్రాహ్మణపల్లి లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచులు మహంకాళి ఉమ శ్యాం సుందర్ రెడ్డి,మండల కుమారస్వామి లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసారపు సరోజన,ఏపీఎం



సుధాకర్, ఏఎంసి డైరెక్టర్ మాదాసి సునీల్, సీసీ లు ఆనంద్, ఘనశ్యాం, తిరుపతి, వివోలు వివో ఏ, రైతులు, హమాలీ తదితరులు పాల్గొన్నారు.

## కోర్కల్ వాగులో
# ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలి



**-గ్రామస్తులు, ట్రాక్టర్ యజమానుల ధర్నా**

**చురకలు విలేఖరి,వీణవంక ఏప్రిల్ 22 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామ శివారులో గల మానేరు వాగులో ఇసుక రీచ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ట్రాక్టర్ యజమా నులు, గ్రామస్తులు భారీ నిరసన చేపట్టారు.గత కొంతకాలంగా రీచ్ అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టర్ల నమ్ముకుని జీవిస్తున్న వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కిస్తీలు కట్టలేక,కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు.ప్రభుత్వం స్పందించి తక్షణమే ఇసుక క్వారీకి అనుమతులు ఇవ్వాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కోర్కల్ ఇసుక రీచ్ అంశంపై రెవెన్యూ,మైనింగ్ శాఖ అధికారులు వినతి పత్రాలు అందజేస్తా మని తెలియజేశారు.ధర్నా వద్దకు చేరుకున్న పోలీసులు ఎవరికి ఏలాంటి ఇబ్బంది లేకుండా నిరసన వ్యక్తం చేయాలని వారి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యాజమాన్యాలు డ్రైవర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి కొరకే
# కుట్టుమిషన్ కేంద్రాలు



**- మంథని మున్సిపల్ చైర్మన్ గుడ్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 22 :** మంథని నియోజకవర్గ పరిధిలోని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో చైర్మన్ ముసుగుల సయేందర్ రెడ్డి తో కలిసి కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ప్రాంతాల్లోని మహిళలు ఉపాధి హామీ కోల్పోయిన విషయాన్ని దృష్టిలో ఉంచు కొని మంత్రి శ్రీధర్ బాబు మహిళల కొరకు ఈ పథకం ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో శిక్షణ పొందినవారికి రాబోయే రోజుల్లో చక్కటి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు కుట్టే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలో మూడు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం అయిందని ఇందులో శిక్షణ తీసుకుంటున్నవారికి భోజన సౌకర్యంతో పాటు మధ్యాహ్నం టీ స్నాక్స్ కూడా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అలీప్ ఆధ్వర్యంలో మహిళల స్వాలంబన కొరకు ఈ పథకం ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మారుపాక నిహారిక, పోతరవేణి రజిత, ఎరుకల స్రవంతి, జంబోజు శ్రీమతి,అలెప్ డైరెక్టర్ రమాదేవి, ఎంఎస్ఎంఈ తెప్పెల రజిత, వి దేవిక, సిఓ లావణ్య, ఆర్పి లు శ్యామల, స్రవంతి, లక్ష్మీదేవి కే రజిత లు పాల్గొన్నారు.